ప్రభాత సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 10 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 34
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## రైతులకు మోడీ సర్కార్ బంపర్ ఆఫర్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# టీపీసీసీ జంబో కార్యవర్గం



- 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు
- సామాజిక న్యాయానికి, మహిళలకు ప్రాధాన్యత
- 27 మంది ఉపాధ్యక్షుల్లో బీసీలకు 8, ఎస్సీలకు 5 పదవులు
- 69 మంది ప్రధాన కార్యదర్శుల్లో అత్యధికంగా 26 మంది బీసీలు
- ఎంపీ రఘువీర్‌రెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు చోటు
- కేసీ వేణుగోపాల్‌తో సీఎం చర్చల అనంతరం ప్రకటన

న్యూఢిల్లీ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో కొత్తగా 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ పదవుల్లో సామాజిక న్యాయానికి, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చింది. 27 మంది ఉపాధ్యక్షులలో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లింలకు 3 పదవులు ఇచ్చారు. 67 శాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చారు. అలాగే 69 ప్రధాన కార్యదర్శి పదవులలో బీసీలకు అత్యధికంగా 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులు ఇచ్చారు. ఇందులో 68 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు దక్కాయి. సోమవారం ఢిల్లీకి వచ్చిన సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో చర్చల అనంతరం కార్యవర్గ జాబితాను ఖరారు చేశారు. ఈ మేరకు - మిగతా2లో



## ప్రజలే కేంద్రంగా పాలన

- 11 ఏళ్ల ప్రస్థానంలో సమ్మిళిత, సర్వతోముఖాభివృద్ధి
- ప్రపంచంపైనా బలమైన ముద్ర వేశాం: మోదీ
- జవాబుల్ని దాటవేస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా



## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?

- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోంది
- ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోంది



## ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు నీచుడు

- ఎంతో మంది ఉసురుపోసుకున్నాడు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



## వారికి తెలియకుండా నేను ఏ పనీ చేయలేదు

- మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు(ఫైల్‌ఫోటో)
- డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలుస్తోంది.
- ఈ నెల 11వ తేదీన మరోసారి విచారణకు రావాలంటూ ఆయన్ని కోరినట్లు సమాచారం.

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు విచారణ ముగిసింది. సుమారు 8 గంటలపాటు ఆయన్ని ప్రశ్నించిన డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 11వ తేదీన మరోసారి విచారణకు రావాలంటూ - మిగతా2లో

## శాఖల కేటాయింపుపై కసరత్తు



- కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ
- మల్లికార్జున ఖర్గేతో నేడు..
- అసంతృప్త నాయకులతో పార్టీ రాష్ట్ర నాయకత్వం మాట్లాడిన విషయంపైనా రేవంత్‌రెడ్డి... వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

దిల్లీ

తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు ప్రారంభించారు. ఇదే అంశంపై సోమవారం మధ్యాహ్నం దిల్లీకొచ్చిన ఆయన సాయంత్రం ఇక్కడి ఇందిరాభవన్‌లో పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్‌తో సుమారు గంటపాటు చర్చించారు. - మిగతా2లో

## రుణాల సమీకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్

### అన్ని నిర్ణయాలూ మంత్రివర్గ ఆమోదంతోనే నిర్ణయం

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కార్యాలయం వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావు
- కాళేశ్వరం కమిషన్‌కు స్పష్టం చేసిన మాజీమంత్రి హరీశ్‌రావు
- తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ చెప్పడం వల్లే బరాజ్ లొకేషన్ మేడిగడ్డకు మార్పు
- బరాజ్‌ల నిల్వ సామర్థ్యం పెంచుకోవాలని సూచించడంతోనే ప్రాజెక్టు రీఇంజనీరింగ్
- గంటసేపు కొనసాగిన జస్టిస్ ఘోష్ కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్



హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు బరాజ్‌ల నిర్మాణానికి సంబంధించిన ప్రతి నిర్ణయం రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతోనే జరిగిందని నీటిపారు దల శాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు చెప్పారు. మంత్రివర్గ ఆమోదంతోనే డీపీఆర్ తయారీ పనులను వ్యాప్కోస్‌కు అందించినట్టు తెలిపారు. బరాజ్‌ల నిర్మాణంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సోమవారం తన కార్యాలయంలో హరీశ్‌రావుకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించింది. ఈ సందర్భంగా పలు కీలక ప్రశ్నలు సంధించింది. సాగునీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం పరిధి ఏమిటి? అని కమిషన్ ప్రశ్నించగా, హరీశ్‌రావు సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి అంతర్రాష్ట్ర వివాదాలు ఉండటం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి అనుమతులు, నీటి కేటాయింపులు - మిగతా2లో

# బస్‌పాస్ ఛార్జీల పెంపు




- ఇకపై జనరల్ నెలవారీ విద్యార్థి పాస్ ధర రూ.600
- హైదరాబాద్ మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో విద్యార్థి పాస్‌లకు అనుమతి
- టోల్‌ప్లాజా యూజర్ ఛార్జీ ఒక్కొక్కరికి రూ.10 వసూలు
- టీజీఎస్ ఆర్టీసీ ప్రకటన

హైదరాబాద్

బస్‌పాస్ ఛార్జీలను సోమవారం నుంచి పెంచినట్లు ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థుల బస్‌పాస్ ఛార్జీలను గత మూడేళ్లుగా పెంచలేదని, పెరిగిన ఖర్చుల కారణంగా ఇప్పుడు అన్ని రకాల పాస్‌ల ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ సబర్బన్ ప్రాంతాల్లో సిటీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. దీన్ని తగ్గించడానికి ఇకపై ఆర్డినరీతోపాటు హైదరాబాద్ నగరంలో నడిచే మెట్రో ఎక్స్‌ప్రెస్ - మిగతా2లో

# టీపీసీసీ జంబో కార్యవర్గం

-మొదటిపేజీ తరువాయి

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదించిన జాబితాను సోమవారం రాత్రి పార్టీ విడుదల చేసింది. నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డితోపాటు ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ పీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. 69 మంది ప్రధాన కార్యదర్శుల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్ణికారెడ్డి, డా.మట్ట రాగమయిలకు అవకాశం ఇచ్చారు. మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చోప చర్చలు మంత్రివర్గ విస్తరణలో కొత్తగా ముగ్గురు మంత్రులు అధికారం చేపట్టడంతో వారికి కేటాయించాల్సిన శాఖలపై కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో ఉన్న అనుభవం దృష్ట్యా వీరికి ఏయే శాఖలు కేటాయించాలన్న అంశంపై చర్చించారు. సీఎం వద్దే హోం, న్యాయ, మున్సిపల్, విద్య, మైనింగ్ వంటి కీలక శాఖలు ఉన్నందున వాటిని కొత్త మంత్రులకు కేటాయించే అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. అదే సమయంలో ఖాళీగా ఉన్న మరో మూడు స్థానాల్లో మంత్రులుగా ఎవరిని తీసుకోవాలన్న దానిపై చర్చించారు. మంత్రి పదవులు ఆశిస్తున్న సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డిలతో పాటు ఇద్దరు మైనార్టీ నేతల పేర్లపైనా చర్చ జరిగినట్లు సమాచారం. వీటితో పాటే చీఫ్ విప్, రెండు విప్‌ల పదవుల భర్తీపైన చర్చ జరిగింది. చీఫ్ విప్ పదవిని రెడ్డి లేదా వెలమ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేకు ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించారని తెలిసింది.

**టీపీసీసీ ఉపాధ్యక్షులు**

1) టి.కుమార్ రావు
2) కె.రఘువీర్ రెడ్డి, ఎంపీ
3) నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే
4) డా. చిక్కుడు వంశీ కృష్ణ, ఎమ్మెల్యే
5) బల్మూర్ వెంకట్, ఎమ్మెల్సీ
6) బస్వరాజు సారయ్య, ఎమ్మెల్సీ
7) హనుమాండ్ల ఝాన్సీరెడ్డి
8) బండి రమేశ్
9) కొండ్రు పుష్పలీల
10) కోట నీలిమ
11) బి. కైలాష్ కుమార్
12) నమిండ్ల శ్రీనివాస్
13) ఆత్రం సుగుణ
14) గాలి అనిల్ కుమార్
15) చిట్ల సత్యనారాయణ
16) లకావత్ ధన్వంతి
17) ఎం. వేణుగౌడ్
18) కోటంరెడ్డి వినయ్ రెడ్డి
19) కొండేటి మల్లయ్య
20) ఎం.ఏ.ఫహీమ్ (సంగారెడ్డి)
21) ఎస్. సురేష్ కుమార్
22) బొంతు రామ్మోహన్
23) అఫ్సర్ యూసుఫ్ జాహీ
24) ఎస్. జగదీశ్వర్ రావు
25) నవాబ్ ముజాహిద్ ఆలంఖాన్
26) గుమ్ముల మోహన్ రెడ్డి
27) చిన్నపటాల సంగమేశ్వర్

పీసీసీ ప్రధాన కార్యదర్శులు

1) వెడ్మ బొజ్జు, ఎమ్మెల్యే
2) సీహెచ్ పర్ణికా రెడ్డి, ఎమ్మెల్యే
3) డా.మట్ట రాగమయి, ఎమ్మెల్యే
4) సీహెచ్.రాంభూపాల్
5) ఏ. సంజీవ్ ముదిరాజ్
6) బొజ్జా సంధ్యా రెడ్డి
7) మల్లాది రాంరెడ్డి
8) అబ్దేశి సదాలక్ష్మి
9) ఎం. బేబి స్వర్ణ కుమారి
10) దారాసింగ్, తాండూరు
11) జి. శశికళా యాదవ రెడ్డి
12) ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి
13) ముహమ్మద్ అబ్దుల్ ఫహీమ్
14) సంతోష్ కుమార్ రుద్ర
15) దుర్గం భాస్కర్
16) ముహమ్మద్ ఖాజా ఫఖ్రుద్దీన్
17) వి.జగదీశ్వర్ గౌడ్
18) నరేశ్ జాదవ్
19) అల్లం భాస్కర్
20) డా. గిరిజ షెట్కార్
21) కొప్పుల ప్రవీణ్ కుమార్
22) ఏ. జంగా రెడ్డి
23) కస్బా శ్రీనివాస్ రావు
24) దుడ్డిల్ల శ్రీనివాస్
25) బద్దం ఇంద్రకరణ్ రెడ్డి
26) చరగాని దయాకర్
27) పీసారి మహిపాల్ రెడ్డి
28) గజ్జెల కాంతం
29) ఏడుపుగంటి సుబ్బా రావు
30) చకిలం రాజేశ్వర్‌రావు
31) ఎర్ల కొమరయ్య
32)డా.ఏ.రవిబాబు
33) నాగ సీతారాములు
34) సనెం శ్రీనివాస్ గౌడ్
35) పృథ్వీ చౌదరి వేణుల
36) అంబడి రాజేశ్వర్
37) డి.డి.వెంకట్ రాజ్
38) బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
39) పల్లె శ్రీనివాస్ గౌడ్
40) మొహమ్మద్ సబీర్ అలీ
41) కట్ల రంగారావు
42) పి. శ్రీనివాస్ రెడ్డి
43) మదు సత్యనారాయణ గౌడ్
44) టోపాజీ అనంత కిషన్
45) వి. రామారావు గౌడ్
46) అచ్యుత్ రమేష్ బాబు
47) పెద్దనొల్ల బాలమురళీ కృష్ణ (చిన్ను)
48) ఎం. రాజీవ్ రెడ్డి
49) ఆదంరాజ్ దేకపాటి
50) షమీం ఆఘా
51) ఈ.వి.శ్రీనివాస్ రావు
52) మిథున్ రెడ్డి
53) అమొగోత్ వెంకటేశ్ పవార్
54) రాయగిరి కల్పనా యాదవ్
55) రాజేష్ కాశిపాక
56) రహమత్ హుస్సేన్
57) పి. ప్రసన్న కుమార్ శర్మ
58) ముహమ్మద్ అసదుద్దీన్
59) నందిమల్ల యాదయ్య ముదిరాజ్
60) దైదా రవీందర్
61) ఉప్పల శ్రీనివాస్ గుప్తా
62) గడ్డం చంద్రశేఖర్ రెడ్డి
63) జి. నాగభూషణం
64) ఉపేందర్ రెడ్డి
65) ధర్మారావు
66) నూతి సత్యనారాయణ గౌడ్
67) దుర్గాప్రసాద్
68) డా. సి. వేంకటగోవింద్ రావు
69) పెండ్లి శ్రీనివాసులు రెడ్డి

# రుణాల సమీకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్

-మొదటిపేజీ తరువాయి

లేకపోవడంతో.. వాటి నిర్మాణాన్ని పునఃసమీక్షించి రీఇంజనీరింగ్‌పై సిఫారసులు చేసేందుకు గత ప్రభుత్వం తన నేతృత్వంలో నాటి మంత్రులు ఈటల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావుతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. మంత్రివర్గ ఉప సంఘం సిఫారసుల ఆధారంగా ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టును రెండు భాగాలుగా విభజించడం జరిగిందని, ఒక భాగాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పరిమితం చేయగా, రెండో భాగాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుగా నిర్మించడం జరిగిందని తెలిపారు.

**అందుకే మేడిగడ్డకు బరాజ్..**

మహారాష్ట్ర అభ్యంతరాలు, తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ పేర్కొనడంతో బరాజ్ లొకేషన్‌ను మేడిగడ్డ వద్దకు మార్చినట్టు హరీశ్‌రావు చెప్పారు. '2014 జూలై 23న నేను మహారాష్ట్ర వెళ్లి అక్కడి నీటిపారుదల శాఖ మంత్రి హసన్ ముష్రీఫ్‌ను కలవగా, తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించమని తేల్చి చెప్పారు. అక్కడ బరాజ్ నిర్మాణానికి అంగీకరించమబోని, పనులు చేపట్టి నిధులు వృధా చేసుకోవద్దని కోరుతూ నాటి మహారాష్ట్ర సీఎం పృథ్వీరాజ్ చవాన్ అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డికి రాసిన లేఖ ప్రతిని ముష్రీఫ్ నాకు అందజేశారు. బరాజ్ నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానికులు ధర్నాలు చేస్తుండడంతో అనుమతులు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. తర్వాత మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చాక 2015 ఫిబ్రవరి 17న మహారాష్ట్ర రాజ్‌భవన్‌లో ఆ రాష్ట్ర సీఎం ఫడ్నవీస్, తెలంగాణ సీఎం కేసీఆర్ సమావేశమై చర్చలు జరిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మాణానికి వ్యతిరేకంగా తాను స్వయంగా ఆందోళనలు చేసిన నేపథ్యంలో అనుమతించడం సాధ్యం కాదని ఫడ్నవీస్ తేల్చి చెప్పారు..' అని హరీశ్‌రావు వివరించారు.

**అలాగైతే 48 టీఎంసీల లభ్యతే..**

'మహారాష్ట్ర అనుమతించిన మేరకు తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మిస్తే 48 టీఎంసీల లభ్యతే ఉంటుంది. 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే 160 టీఎంసీలను తరలించుకోగలం. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల లభ్యత మాత్రమే ఉండగా, అందులో 63 టీఎంసీలపై ఎగువ రాష్ట్రాలకు హక్కులున్నట్టు తేల్చుతూ 2015 ఫిబ్రవరి 18న సీడబ్ల్యూసీ లేఖ రాసింది. ప్రాణహిత%–%చేవెళ్ల ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన 16 లక్షల ఎకరాల ఆయకట్టుకు 160 టీఎంసీల నీళ్లు అవసరం. ఆ మేరకు నీళ్లను నిల్వ చేసుకోవడానికి బరాజ్‌ల నిల్వ సామర్థ్యం పెంచుకోవాలని 2008 ఆగస్టు 12న సీడబ్ల్యూసీ ఇంకో లేఖ రాసింది. అందుకే ప్రాజెక్టు రీఇంజనీరింగ్ చేయాల్సి వచ్చింది. మేడిగడ్డ వద్ద 282.3 టీఎంసీల నీటి లభ్యత ఉందని 2017 నవంబర్ 12న సీడబ్ల్యూసీ నివేదిక ఇచ్చింది. అక్కడ బరాజ్ నిర్మించాలని 2016 జనవరి 17న



వ్యాప్కోస్ నివేదిక ఇచ్చింది..' అని మాజీమంత్రి చెప్పారు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల లొకేషన్ మార్చాలని హైపవర్ కమిటీ సిఫారసు చేసిందా? అని కమిషన్ అడగగా.. ఇలాంటి సాంకేతిక అంశాలపై నీటిపారుదల శాఖ నిర్ణయాలు తీసుకుందని బదులిచ్చారు. ఇంజనీర్ల సూచనలను గౌరవించారా? అని కమిషన్ ప్రశ్నించగా, అవునని హరీశ్ చెప్పారు. సైట్ పరిస్థితుల ఆధారంగా ప్రాజెక్టుల లొకేషన్లు మారడం సహజమేనని, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్ వంటి ప్రాజెక్టుల విషయంలో సైతం అలానే జరిగిందని అన్నారు.

**కేఐపీసీఎల్ ఏర్పాటుపై కేబినెట్‌లో నిర్ణయం**

'కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిధుల కొరత ఉండడంతోనే రుణాల సమీకరణ కోసం కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్(కేఐపీసీఎల్)ను ఏర్పాటు చేశాం. కేఐపీసీఎల్ ఏర్పాటుపై మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నా, దాని రుణాలు, వడ్డీలను ఎలా తిరిగి చెల్లించాలనే అంశంపై మాత్రం ఎలాంటి చర్చ జరగలేదు..' అని హరీశ్ తెలిపారు. రుణాలకు ప్రభుత్వం పూర్తి గ్యారెంటీ ఇచ్చి వాయిదాలను క్రమం తప్పకుండా చెల్లించిందని వివరించారు.

**నీటి నిల్వ ఇంజినీర్లకు సంబంధించిన బాధ్యత**

ఎవరి ఆదేశాలతో బరాజ్‌లలో నీళ్లను నిరంతరంగా నిల్వ చేశారని కమిషన్ ప్రశ్నించగా.. ఇది ఇంజనీర్లకు సంబంధించిన బాధ్యత అని హరీశ్ చెప్పారు. ఈ విషయంలో తామెలాంటి సూచనలు చేయలేదన్నారు. నీటి నిల్వ కోసమే బరాజ్‌లు నిర్మించారా? అని కమిషన్ అడగగా, ఇది పూర్తిగా సాంకేతిక పరమైన అంశమని జవాబిచ్చారు. బరాజ్‌లలో ఏ పరిమాణంలో నీళ్లను నిల్వ చేయాలి అని కమిషన్ ప్రశ్నించగా, మొత్తం 141 టీఎంసీలను నిల్వ చేసేందుకు వాటిని నిర్మించామని చెప్పారు.

కాంట్రాక్టర్లతో ఒప్పందాలు జరిగాక కొత్తగా ఫ్లడ్ బ్యాంకులు, డిశ్చార్జి ఛానల్స్ నిర్మాణం పనులు అప్పగించడం ప్రణాళిక లోపం కాదా? అని కమిషన్ అడగగా, సాంకేతిక అంశాలపై సమాధానమివ్వలేనని హరీశ్ బదులిచ్చారు. టెండర్లు పూర్తై కాంట్రాక్టర్లతో ఒప్పందాలు జరిగాక నిబంధనలు మార్చవచ్చా? అని ప్రశ్నించగా, క్షేత్ర స్థాయి పరిస్థితుల ఆధారంగా నీటిపారుదల శాఖ సిఫారసులు చేస్తే మార్చవచ్చని వివరణ ఇచ్చారు. నిపుణుల కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారని కమిషన్ అడగగా, మేడిగడ్డ నుంచి మిడ్‌మానేరుకు నీటి తరలింపుపై సిఫారసులు చేసేందుకని బదులిచ్చారు. ఎన్టీపీసీ పవర్ ప్లాంట్‌తో పాటు బొగ్గు గనులుండడంతో నేరుగా నీటి తరలింపు సాధ్యం కాదని నిపుణుల కమిటీ తేల్చిందన్నారు.

**హిందీలో చెప్పండి పరవాలేదు..**

దాదాపు గంట పాటు హరీశ్‌రావు క్రాస్ ఎగ్జామినేషన్‌ను కమిషన్ నిర్వహించింది. తెలుగు మాధ్యమంలో చదివిన తనకు ఆంగ్లంపై పట్టులేదని ప్రారంభంలోనే హరీశ్‌రావు తెలపగా, హిందీలో సమాధానమిస్తే ఆంగ్లంలో తర్జుమా చేసుకుంటామని జస్టిస్ ఘోష్ చెప్పారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నేతలకు సైతం కోర్టు హాల్లోకి కమిషన్ అనుమతినిచ్చింది. న్యాయవాదులకు అనుమతి లేదని కమిషన్ సిబ్బంది తెలియజేయగా, లిఖిత పూర్వక ఆదేశాలు తీసుకొస్తేనే బయటకు వెళ్తామని బీఆర్ఎస్ లీగల్ సెల్ నేత సోమ భరత్‌కుమార్ వాగ్వాదానికి దిగారు. దీంతో సాధారణ వ్యక్తులుగా కూర్చోవడానికి వారికి కమిషన్ అనుమతినిచ్చింది. క్రాస్ ఎగ్జామినేషన్ అనంతరం బీఆర్‌కేఆర్ భవన్ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడిన హరీశ్‌రావు వివరాలను వెల్లడించారు.

## శాఖల కేటాయింపుపై కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పాత మంత్రులు చూస్తున్న బాధ్యతలు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న శాఖల జాబితాను ఆయనకు అందించినట్లు తెలిసింది. కొత్తవారికి పూర్తిగా కొత్త శాఖలు కేటాయించాలా... పాత మంత్రులు చూస్తున్న అదనపు శాఖలను వారి నుంచి తొలగించి వీరికివ్వాలా... అన్న విషయమై సమాలోచనలు చేశారు. ప్రస్తుతం సీఎంతోపాటు 11 మంది మంత్రుల చేతుల్లో దాదాపు 29 శాఖలున్నాయి. కీలకమైన మున్సిపల్, హోం, విద్యా శాఖలను సీఎం తనవద్దే ఉంచుకున్నారు. శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కల వద్ద మూడేసి శాఖలున్నాయి. తాజా విస్తరణతో క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కి చేరింది. మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు ప్రాధాన్యం కల్పించి, సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లామని, మంత్రులకు శాఖల కేటాయింపులోనూ అదే ప్రాధాన్యం కొనసాగించాలనే విషయంపైనా వారు మాట్లాడుకున్నట్లు సమాచారం. మిగిలిన ఖాళీల భర్తీ అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డితోపాటు మరో ఇద్దర్ని క్యాబినెట్‌లోకి తీసుకోవాలని భావించినప్పటికీ సాధ్యంకాకపోవడానికి దారితీసిన అంశాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నట్లు తెలిసింది. అసంతృప్త నాయకులతో పార్టీ రాష్ట్ర నాయకత్వం మాట్లాడిన విషయంపైనా రేవంత్‌రెడ్డి... వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఇప్పటివరకున్న సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి, పాత మంత్రుల శాఖల్లో మార్పులు చేయబోరని, కొత్తవారికి కొత్త శాఖలు కేటాయిస్తారని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. హోం, ప్రాథమిక, ఉన్నత, వైద్య విద్య శాఖలు, పశు సంవర్ధకం, పాడి పరిశ్రమాభివృద్ధి, గనులు, మైనార్టీ సంక్షేమం, వాణిజ్య పన్నులు, కార్మిక, ఎంఎస్ఎంఈ, క్రీడలు, యువజన వ్యవహారాల శాఖలు ఖాళీగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను ఎవరికీ కేటాయించలేదు. మున్సిపల్ శాఖను కోర్, రూరల్ విభాగాలుగా విభజించారు. ఇందులో కొన్ని కొత్త మంత్రులకు అప్పగించవచ్చని చెబుతున్నారు. అయితే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో చర్చించిన అనంతరం దీనిపై ఒక నిర్ణయానికి రావాలని వారిద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి మంగళవారం మల్లికార్జునఖర్గేతో సమావేశమయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఆ తర్వాతే శాఖల కేటాయింపుపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

## బస్‌పాస్ ఛార్జీల పెంపు

-మొదటిపేజీ తరువాయి

బస్సులలోనూ పాస్ ఉన్న విద్యార్థులను అనుమతిస్తామని తెలిపింది. దశాబ్దాలుగా ప్రయాణికులు, విద్యార్థులు ఆర్టీసీని ఎంతగానో ఆదరిస్తున్నారని ఛార్జీల పెంపును కూడా స్వాగతించాలని ఆర్టీసీ కోరింది. అదేసమయంలో టోల్‌ప్లాజా యూజర్ ఛార్జీని ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.10 చొప్పున వసూలు చేస్తామంది. టోల్‌ప్లాజా రూట్‌లో వెళితేనే యూజర్ ఛార్జీ ఉంటుందని, ఆ మార్గంలో వెళ్లని బస్సులకు ఇది వర్తించదని స్పష్టంచేసింది. పెంచిన బస్‌పాస్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో పెద్దఎత్తున బస్‌పాస్ ఛార్జీలు పెంచడం ప్రభుత్వానికి, ఆర్టీసీకి తగదని ఆయన నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్ ప్రయాణమంటూనే, మరోపక్క ఛార్జీలు పెంచిందని ఆయన విమర్శించారు.

## 'వారికి తెలియకుండా నేను ఏ పనీ చేయలేదు'

-మొదటిపేజీ తరువాయి

ఆయన్ని కోరినట్లు సమాచారం. మరోవైపు.. ఇవాళ్టి విచారణలో ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోగా.. సిట్‌కే ఎదురు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌కు తాను ఆదేశాలు ఇవ్వలేదని.. అలా చెప్పినట్లు ఆధారాలు చూపించాలని సిట్ అధికారులను ఆయన కోరినట్లు తెలుస్తోంది. తాను ఎఫ్ఐబీలో పనిచేస్తున్నప్పటికీ తనపై అధికారులు ఉన్నారని.. తన పైఅధికారులకు తాను చేసిన ప్రతీ పనీ తెలుసని ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే అడిగిన ప్రశ్నలకు వివరణ ఇవ్వకపోవడంతో మరోసారి విచారణకు రావాలని సిట్ కోరింది. తాను చేసిన ప్రతీ పనికి నిరంతర పర్యవేక్షణ ఉంటందని, వారికి తెలియకుఉండా తాను ఏ పనీ చేయలేదన్నారు. అయితే ఎస్ఐబీ కార్యాలయంలో ధ్వంసమైన హార్డ్ డిస్క్‌కు సంబంధించి ఎలాంటి సమాచారాన్ని సిట్ అధికారులకు ప్రభాకర్‌రావు చెప్పలేనట్లుగా తెలుస్తోంది. కాగా, గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా ఉండి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. రాజకీయ, సినీ ప్రముఖులు, జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఇంతకాలం అమెరికాలో ఉన్న ప్రభాకర్‌రావు సుప్రీం కోర్టు ఆదేశాలతో నిన్న (ఆదివారం, జూన్8) హైదరాబాద్ చేరుకున్నారు.

## భూభారతి మాకు ఎన్నికల రెఫరెండమే!



మిర్యాలగూడ

భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలు అందజేశారు. భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం లో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో భూభారతి చట్టం కాంగ్రెస్ పార్టీకి రెఫరెండం లాంటిదని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 22 మండలాల్లో 22 రెవెన్యూ గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని భూ సమస్యలు పరిష్కరించామని చెప్పారు. రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆగస్టు 15 లోపు పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో ధరణి ద్వారా వచ్చిన 9.26 లక్షల దరఖాస్తులను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. 6 వేల మంది సర్వేయర్లను, 10,956 మంది వీఆర్వో, వీఆర్ఏలను త్వరలోనే నియమిస్తామని వెల్లడించారు.

**వేగంగా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తకుమార్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను, లిఫ్టులను పూర్తిచేసి తీరుతామని చెప్పారు. సాగర్ ఎడమకాల్వ మరమ్మతులకు రూ.67 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయని, వాటిని మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు డబ్బు రూ.15,181 కోట్లను 12 లక్షల మంది రైతులకు చెల్లించినట్లు వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్న అక్కసుతోనే బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో రోడ్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలోని మరో ప్యాకేజీపై విజి'లెన్స్'



హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో మరో ప్యాకేజీపై విజిలెన్స్ విచారణ చేపట్టింది. నాలుగో లింక్‌లోని రెండో ప్యాకేజీగా జరిగిన అనంతగిరి రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసే పనికి సంబంధించిన వివరాలను వెంటనే అందజేయాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు లేఖ రాశారు. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు సంబంధించి ఇటీవలే విచారణ ప్రారంభం కాగా, ఇప్పుడు మరో ప్యాకేజీపై విజిలెన్స్ దర్యాప్తు ప్రారంభించడం నీటిపారుదలశాఖలో సంచలనంగా మారింది. ఒక్కో ప్యాకేజీలో 60 మందికి పైగా ఇంజినీర్లు విచారణకు హాజరుకావాల్సి వస్తోంది. ఒక ప్యాకేజీలో విచారణ ఎదుర్కొన్నవారిలో అత్యధికులు ఇంకో ప్యాకేజీలో కూడా ఉంటున్నారు.

**15 అంశాలపై నివేదికలు ఇవ్వాలని..**

ఇటీవల కొండపోచమ్మసాగర్‌పైన, ఈ రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోసే పనులపైన, బస్వాపూర్ రిజర్వాయర్‌పైన విజిలెన్స్ దర్యాప్తు చేపట్టింది. కొండపోచమ్మ పనులపై ఎనిమిది రోజులపాటు నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్, డిజైన్స్, రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ ఇలా వివిధ విభాగాలకు సంబంధించి ఉన్నత స్థాయి ఇంజినీర్ల నుంచి ఏఈఈల వరకు 60 మందికి పైగా ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. మరోవైపు కాళేశ్వరంతో సంబంధం లేని, వరదకాలువలో భాగంగా నిర్మించిన మిడ్‌మానేరుపై 2021లోనే ఫిర్యాదు వచ్చింది. అయితే విచారణ చేపట్టలేదు. ఇటీవల విజిలెన్స్ విచారణ మొదలుపెట్టింది. ఇందులో ఈఎన్సీతో సహా ఆరుగురిని విచారణకు పిలిచారు. మిడ్‌మానేరుకు సంబంధించి ఈఎన్సీ జనరల్ అనిల్‌కుమార్ సోమవారం విజిలెన్స్ విచారణకు హాజరైనట్లు తెలిసింది. తాజాగా కాళేశ్వరం ఎత్తిపోతల నాలుగో లింకులోని అనంతగిరి రిజర్వాయర్ నుంచి సిద్దిపేట జిల్లాలోని చిన్నగుండవల్లి వద్ద గల సిస్టర్న్ వరకు చేసిన పనులకు సంబంధించి ప్యాకేజీ రికార్డులన్నీ అందజేయాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రాంతీయ అధికారి సిద్దిపేటలోని ఇరిగేషన్ డివిజన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు లేఖ రాశారు. ఈ నెల 5న లేఖ రాసి వారంలోగా రికార్డులన్నీ అందజేయాలని కోరారు. జరిగిన పని, చేసిన ఖర్చు గురించి సమగ్ర వివరాలు అందజేయాలని, పరిపాలన, సాంకేతిక అనుమతులు, ఒప్పందం, అనుబంధ ఒప్పందాలు, బ్యాంకు గ్యారంటీలు, ఎం.బుక్కులు, డిజైన్లు, గ్రామాల వారీగా భూసేకరణ వివరాలు, నాణ్యతా రిపోర్టులు, ఉన్నతాధికారుల తనిఖీ నివేదికలు ఇలా మొత్తం 15 అంశాలపై నివేదికలు కోరారు. ప్రస్తుతం లేఖ అందుకొన్న ఈఈని విజిలెన్స్‌లో నియమించాలని నీటిపారుదల శాఖ సిఫార్సు చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం విజిలెన్స్‌లో ఈఈగా ఉన్న ప్రసాద్‌ను మార్చి కొత్త ఈఈను నియమించాలని నీటిపారుదల శాఖ నిర్ణయించగా, ఇప్పుడు అదే ఈఈ ఇన్‌ఛార్జిగా ఉన్న ప్యాకేజీపై విచారణకు విజిలెన్స్ రంగంలోకి దిగడం చర్చనీయాంశంగా మారింది.

# తొక్కిసలాట కేసులో మరో మలుపు




**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనపై ఐపీఎల్ టీమ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓనర్ రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లు కర్ణాటక హైకోర్టును సోమవారం నాడు ఆశ్రయించాయి. తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరాయి.

**గేట్లు తెరవడంలో ఆలస్యం..**

తొక్కిసలాటకు దారితీసిన క్రౌడ్ మేనేజ్మెంట్‌లో తమ పాత్ర ఏమీ లేదని ఆర్‌సీఎస్ఎల్ తమ పిటిషన్‌లో పేర్కొంది. విక్టరీ సెలబ్రేషన్స్‌కు పరిమితంగానే పాస్‌లు ఉన్నాయని, ఉచిత రిజిస్ట్రేషన్ పాసుల కోసం ముందుగానే రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందని సోషల్ మీడియా ద్వారా తాము చాలా స్పష్టమైన ప్రకటనలు చేసినట్టు తెలిపింది. స్టేడియం గేట్లు తెరవడంలో ఆలస్యం జరిగిందనీ ఆరోపించింది. షెడ్యూల్ ప్రకారం 1:45 గంటలకు గేట్లు తెరవాల్సి ఉండగా.. 3.00 గంటలకు తెరిచారని, దీంతో ఒక్కసారిగా జనం అక్కడకు చేరుకున్నారని తెలిపింది.

**పోలీసుల వైఫల్యమే..**

డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ మరో పిటిషన్‌లో పోలీసులు, రాష్ట్ర అధికారుల వైఫల్యమే తొక్కిసలాటకు కారణమని ఆరోపించింది. 3లక్షల మందికి పైగా ప్రజలు వచ్చినప్పుడు వారిని కంట్రోల్ చేయడంలో పోలీసులు, రాష్ట్ర అధికారులు విఫలమయ్యారని పేర్కొంది. తగినన్ని పోలీసు బలగాలను మోహరించకపోవడం, లాఠీచార్జ్ జరపడంతో ఈవెంట్‌కు హాజరయ్యేందుకు వచ్చిన వారు ఆందోళనకు గురయ్యారని, దీంతో స్టేడియం వెలుపల రోడ్లు, ఫుట్‌పాత్‌లపై తొక్కిసలాట జరిగిందని వివరించింది. ఎక్కువ మంది పోలీసులను విధానసభ వద్దే మోహరించి, స్టేడియం వద్ద తగినంత సిబ్బంది లేకుండా చేసినట్టు కూడా ఆరోపించింది. క్రమశిక్షణా చర్య నుంచి తప్పించుకునేందుకు కుబ్బన్ పార్క్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుమోటో ఫిర్యాదు చేసినట్టు డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ ఆరోపించింది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా హడావిడిగా పక్షపాత వైఖరితో తమపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు తెలిపింది. జూన్ 6వ తేదీ ఉదయం ఎలాంటి విచారణ లేకుండానే కంపెనీకి చెందిన ఇద్దరు అధికారులను అరెస్టు చేసినట్టు పేర్కొంది. నేరుగా తమ తప్పిదం ఉన్నట్టు ఎలాంటి సాక్ష్యాలూ లేనందున తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని ఆర్‌సీఎస్ఎల్, డీఎన్ఏలు తమ పిటిషన్లలో హైకోర్టును కోరాయి.

# రైతులకు 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం!




**న్యూఢిల్లీ :** దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు.రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది.2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

# చైనాలో అందగాళ్లకు డిమాండ్

**బీజింగ్ :** చైనాలో కొంత మంది యవతులు ఇప్పుడు ఆప్యాయంగా హగ్ చేసుకున్న వారికి డబ్బులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, భావోద్వేగాలను కంట్రోల్చేసుకోవడానికి మృదువైన స్వభావం ఉన్న పురుషులు నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం రూ. 600 చెల్లిస్తున్నారు. మృదువైన స్వభావం ఉన్న పురుషులను మాన్ మమ్స్ అని పిలుస్తున్నారు. చైనాలో యువతులు "మాన్ మమ్స్" అని పిలిచే పురుషుల నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం సుమారు 50 యువాన్ లు చెల్లించడానికి సిద్ధపడుతున్నరు. యాభై యువాన్లు మన దేశంలో ఆరు వందలతో సమానం. ఈ "మాన్ మమ్స్" అనే పదం గతంలో జిమ్‌లో కసరత్తు చేసే బలిష్టమైన పురుషులకు వాడేవారు. ఇప్పుడు సౌమ్యత , ఓపిక వంటి సాంప్రదాయ స్త్రీ లక్షణాలతో బలాన్ని మిళితం చేసే పురుషులను ఉద్దేశించి ఉపయోగిస్తున్నారు. ఈ కౌగిలింతలు చాట్ యాప్‌ల ద్వారా ఏర్పాటు చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా మాల్స్ లేదా సబ్‌వే స్టేషన్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో ఈ కౌగిలింతలు ఉంటాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో భావోద్వేగ ఉపశమనం అందిస్తున్నాయని చైనా మహిళల చెబుతున్నారు. ఒత్తిడితో ఉన్న ఒక విద్యార్థిని తన థీసిస్ ఒత్తిడిని తట్టుకోవడానికి ఫిట్‌గా ఉన్న "మాన్ మమ్" నుండి కౌగిలింత కోసం చెల్లించాలని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. "సెకండరీ స్కూల్‌లో ఒకసారి కౌగిలించుకున్నప్పుడు సురక్షితంగా భావించాను.

## ప్రజలే కేంద్రంగా పాలన

దిల్లీ

తన నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనలో దేశం అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించడంతోపాటు వాతావరణ మార్పులు, డిజిటల్ నవకల్పనలు వంటి అంశాల్లో ప్రపంచ వేదికపైనా బలమైన ముద్ర వేసిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్' (అందరితో కలిసి.. అందరి అభివృద్ధికి.. అందరి విశ్వాసంతో.. అందరి కృషితో) అనేదే తమ పాలనను నిర్దేశించే మూలసూత్రమని చెప్పారు. తన నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడో విడత పాలనలో తొలి ఏడాది పూర్తిచేసుకోవడం, మొత్తంగా ప్రధానిగా పగ్గాలు చేపట్టి సోమవారానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయాలను '11 ఏళ్ల సేవ' పేరుతో 'ఎక్స్' ద్వారా ఆయన పంచుకున్నారు. సమూల మార్పుల్ని అత్యంత వేగంగా, భారీ పరిమాణంలో తమ సర్కారు చేసి చూపించిందని తెలిపారు. 81 కోట్ల మందికి ఉచిత ఆహారధాన్యాలు, 15 కోట్ల మందికి కొళాయి కనెక్షన్లు, పేదల కోసం నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించడం, దేశవ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం వంటివి ఆయన ప్రస్తావించారు. మంత్రిమండలిలో 60 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలవారే ఉన్నట్లు తెలిపారు. వీరికి ఈ స్థాయిలో పదవులు కేటాయించడం ఇదే తొలిసారి అని చెప్పారు.

**అన్ని రంగాలకు పెద్ద దెబ్బ: కాంగ్రెస్**

మోదీ 11 ఏళ్ల పాలన దేశ ప్రజాస్వామ్యానికి, ఆర్థిక రంగానికి, సామాజిక కూర్పునకు పెద్దదెబ్బ అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. రాజ్యాంగంలోని ప్రతి పేజీకి ప్రభుత్వం నియంతృత్వాన్ని అద్దిందని తూర్పారబట్టారు. రాజ్యాంగ వ్యవస్థల్ని భాజపా-ఆరెస్సెస్ బలహీనపరిచాయని చెప్పారు. ప్రభుత్వం చెబుతున్న పథకాలన్నీ విఫలమయ్యాయన్నారు. వర్తమానం గురించి ప్రభుత్వం మాట్లాడటం మానేసి 2047పై కలల్లో విహరిస్తోందని లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ ఎద్దేవాచేశారు. 11 ఏళ్లలో మార్పు గానీ, జవాబుదారీతనం గానీ లేవని, కేవలం ప్రచారమే జరుగుతోందని విమర్శించారు.

## దేశంలో 6,500కు చేరువలో కోవిడ్ కేసులు




న్యూఢిల్లీ

దేశంలో కోవిడ్-19 కేసులు అంతకంతకూ విజృంభిస్తున్నాయి. ఈరోజు(సోమవారం, జూన్ 9) నాటికి కోవిడ్ కేసులు 6,500 మార్కుకు చేరువలో ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో 6, 491 కేసులు ఉన్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. గత 24 గంటల్లో 358 కొత్త కేసులు వెలుగుచూసినట్లు సదరు శాఖ వెల్లడించింది. అయితే మరణాలు ఏవీ సంభవించలేదని స్పష్టం చేసింది. దేశంలో కేరళలో అత్యధికంగా 1,957 కేసులు ఉండగా, ఆ తర్వాత గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల్లో అత్యధిక కేసులు ఉన్నాయి. ఢిల్లీలో గత 24 గంటల్లో 42 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం ఆ రాష్ట్ర కోవిడ్ కేసుల సంఖ్య 728కి చేరింది. ఇదిలా ఉంచితే ఓవరాల్‌గా దేశంలో 624 మంది కోవిడ్ రోగులు కరోనా నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.

**కోవిడ్‌కు భయపడాల్సిన అవసరం లేదు**

ఇక పశ్చిమబెంగాల్‌లో వెలుగచూసిన కోవిడ్ కేసులపై ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ సమీక్షా సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆమె మాట్లాడతూ.. కోవిడ్‌కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఉన్నది పాండమిక్ కాదని, ఎండమిక్ అని ఆమె తెలిపారు. పశ్చిమబెంగాల్ పరిస్థితి కోవిడ్ కంట్రోల్‌లోనే ఉందన్నారు మమతా. ఇదిలా ఉండగా, పశ్చిమ బెంగాల్ 747 కోవిడ్ కేసులున్నాయి. గడిచిన 24 గంటల్లో 54 కొత్త కేసులు వెలుగుచూశాయి.

## రాసుకుపోయి జారిపడిన రైలు ప్రయాణికులు

**నలుగురి మృతి, తొమ్మిది మందికి గాయాలు**

**మహారాష్ట్ర ఠాణె జిల్లాలో ఘోరం**

ముంబయి

మహారాష్ట్రలోని ఠాణె జిల్లాలో సోమవారం ఉదయం రెండు లోకల్ రైళ్ల ప్రయాణికులు ప్రమాదవశాత్తూ ఒకరికొకరు రాసుకుపోయి జారిపడటంతో నలుగురు మరణించారు. తొమ్మిది మంది గాయపడ్డారు. ఎదురెదురుగా ప్రయాణిస్తున్న ఈ రెండు రైళ్లలో ఒకటి కాసర వైపు మరొకటి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్‌పై వైపు వెళ్తున్నాయి. ముంబ్రా రైల్వే స్టేషన్ వద్ద ఈ రెండు రైళ్లు ఒకేసారి పక్కపక్క పట్టాలపై మలుపు తిరుగుతుండగా ఒక రైలులో ద్వారాలకు వేలాడుతూ ప్రయాణిస్తున్న వారి బ్యాక్‌ప్యాక్‌లు ఎదురుగా వస్తున్న రైలులో ఇదే స్థితిలో ఉన్న వారి బ్యాక్‌ప్యాక్‌లతో రాసుకుపోవడంతో ప్రమాదం సంభవించిందని పోలీసులు తెలిపారు. కాసర వైపు వెళ్తున్న రైలు గార్డు ప్రయాణికులు జారిపడిన విషయాన్ని గుర్తించి రైల్వే ఉన్నతాధికారులను అప్రమత్తం చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. రైలు నుంచి జారిపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. అందులో నలుగురు అప్పటికే ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. మృతులను కేతన్ సరోజ్, రాహుల్ గుప్తా, మయూర్ షా, ఠాణె ప్రభుత్వ రైల్వే పోలీసు కానిస్టేబుల్ విక్కీ ముఖ్యాద్‌గా గుర్తించారు. ఈ ప్రమాద నేపథ్యంలో కొత్త సబర్బన్ రైళ్లకు ఆటోమెటిక్‌గా మూసుకునే ద్వారాలు ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. పాత రైళ్లకు సైతం ఈ సదుపాయం కల్పించనున్నారు.


## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చూసేదెవరు? అని ప్రశ్నించారు. రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఠానే జిల్లాలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువురికి గాయాలైన విషయం తెలిసిందే.

## పలు ప్రత్యేకతల సమాహారం

# దుగ్గిరాల జీవనయానం


తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "ఙష్ట్రవ వీఱతీతీశీతీ శీట +వర్బతీవ," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక



సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామ లింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్న దానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చుమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# 'ప్రతిజ్ఞ' రూపకర్త పైడిమర్రి

మనదేశంలో ఉదయం దాదాపు ప్రతి పాఠశాలలో ప్రార్ధనా సమయంలో ఇంగ్లీష్ లోనో, తెలుగు లోనో, ఇతర భాషలలోనో తప్పనిసరిగా పిల్లలు చదివే "భారత దేశం నా మాతృభూమి, భారతీయు లందరూ నా సహోదరులు.." అనే "ప్రతిజ్ఞ" (ప్లెడ్జ్) రాసిన గొప్ప జాతీయ భావాలు కలిగిన రచయిత మాత్రం చాలా మందికి తెలియదు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాల దిన చర్యను ప్రారంభించే ముందు వందే మాతరం, జనగణమన జాతీయ గీతాలతో పాటు 'భారతదేశము నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞను సామూహికంగా చేసే విషయం నిత్య అనుసరణీయమే. వందేమాతరం రాసింది బంకించంద్ర ఛటర్జీ, జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అని, సారే జహాసే అచ్ఛా రాసింది మహమ్మద్ ఇక్బాల్ అని పిల్లలను అడిగితే సమాధానం చెప్తారు. పాఠశాల క్విజ్ పోటీలలో తప్పక వేసే ప్రశ్నలు ఇవి. కానీ ప్రతిజ్ఞ రచయిత గురించి పుస్తకాలలో లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియపరచకుండా ఉంచడమే బాధాకరం. తెలంగాణలోని నల్గొండ సమీపంలోని అన్నెపర్తిలో పుట్టడమే ఆయన చేసుకున్న పాపమో, లేక ఈ తెలంగాణ గడ్డకు కలిగిన శాపమో? నాటి పాలకుల పక్షపాత వైఖరియో తెలియదు కాని...జాతీయ భావం ప్రేరేపించే ప్రతిజ్ఞ యాభై ఏళ్లకు పైబడి పాఠ్య పుస్తకాల్లో ముద్రితమై కనిపిస్తున్నా అది రాసిన రచయిత పేరు దశాబ్దాలుగా ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరం. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, గుజరాతీ, మరాఠీ.. తొమ్మిది భాషల్లోకి అనువాదమై, ఆరు దశాబ్దాల కిందటి నుంచే పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిన ఈ ప్రతిజ్ఞను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గుర్తించడం గమనార్హం. కారణం ఈ ప్రతిజ్ఞను రాసింది తెలంగాణ వాసి కావడమే. ఆయనే నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన తెలుగు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు. వెంకట సుబ్బారావు (1916 జూన్ 10 – 1988 ఆగష్టు 13) 1916, జూన్ 10న పైడిమర్రి వెంకట రామయ్య, రాంబాయమ్మ దంపతులకు నల్లగొండ కేంద్రానికి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండ లోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్



భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రం లోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నోకథలు రాశారు. ఆయన తన 18వ ఏటనే కాలభైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మ చర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరీ శతకం, బాల రామాయణం మొదలైన రచనలు, అనేక అనువాద రచనలు కూడా చేశారు. గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో అయన రచనలు ప్రచురితమైనాయి. ఆయన పద్యాలు గోలకొండ కవుల సంచికలోను, కథలు ఉషస్సు కథా సంకలనం, తెలంగాణ తొలితరం కథలులో 'నౌకరి' కథ వచ్చింది. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని వెలువరించారు. 1945–46 లలో నల్లగొండలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో ప్రముఖ పాత్ర వహించారు. పదవీ విరమణ తర్వాత సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. 1962 చైనా యుద్ధ సమయంలో ఆయన విశాఖ పట్టణంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న కాలంలో, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు పైడిమర్రి "ప్రతిజ్ఞ"కు రూపకల్పన చేశారు. రాసిన దానిని 1963లో విశాఖపట్నంలోని ఒక పాఠశాలలో తొలిసారిగా ప్రతిజ్ఞ చేయించారు. "ప్రతిజ్ఞ"ను ప్రముఖ రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు తెన్నేటి విశ్వనాథం దృష్టికి తీసుకెళ్లగా, సాహితీవేత్త అయిన అప్పటి విద్యాశాఖ మంత్రి, విజయ నగరం రాజాగా పేరు గాంచిన పీవీజీ రాజుకు అంద చేశారు. ఆయన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చించారు. 1963లో "ప్రతిజ్ఞ" ను పాఠ్య పుస్తకాలలో చేర్చి ప్రతిరోజు ప్రార్ధనా సమయంలో చదివిం చాలని ఉత్తర్వులు జారీ చేసారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహా మండలి సమావేశం జరిపి నపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లీష్ లో పొందుపరచి దేశవ్యాప్తంగా అమలు చేశారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలాను గుణంగా కొన్ని స్వల్ప మార్పులు జరిగి, కొన్ని గ్రాంథికం పదాల స్థానంలో వాడుక భాష వాడి, ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి తెచ్చారు. 1965 జనవరి 26 నుంచి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్నారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015–16 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.

# చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్– రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్– అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి. ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఓకె నిస్తేజంగా మారిపోయింది. పిఓకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం. కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఓకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఓకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా– ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది. రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా? రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం. రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ –రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో– పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది. 15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం. సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ, సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంగల దేశంగా మైదానాలతో, వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధశత్రువులు. ఇటీవల కాలంలో రష్యాపట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చడంలేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలసదారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి, యుద్ధ విమానాల్లో వారిని భారత్‌కు పంపించి, ఘోరంగా అవమానించాడు. భారత్‌ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్‌కు వెన్నుపోటు పొడిచాడు. ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌ను అభిశంసించి, గద్దె దించాలని, జెడి వాన్స్‌ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్‌కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా, పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, టర్కీ వంటి దేశాలు భారత్‌పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో– చీనీ భాయ్‌భాయ్ అంటూనే 1962లో భారత్‌తో యుద్ధానికి తలపడి, భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మకద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామాకు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్‌తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు. భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్‌గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్‌ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్‌తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది. ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కశ్మీర్.

# నమ్మకం బ్రతికిస్తే -మూఢనమ్మకం బలిచేస్తుంది

## అభివృద్ధికి అడ్డుగోడలా మారిన అంధ విశ్వాసాలు

**అనంతపూర్, జూన్ 09( సూర్య ప్రతినిధి)**



మనిషి జీవితంలో నమ్మకం ఒక శక్తివంతమైన సాధనం. అది ఆశను ఇస్తుంది, గమ్యం చూపిస్తుంది, ముందుకు నడిపిస్తుంది. అయితే ఆ నమ్మకం సత్యంపై, శాస్త్రీయతపై, ఆత్మవిశ్వాసంపై ఆధారపడితేనే అది పురోగతికి తోడ్పడుతుంది. లేదంటే అదే నమ్మకం మూఢనమ్మకంగా మారి వ్యక్తిని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుంది.
భారతదేశం %-% విజ్ఞాన కేంద్రంలో మూఢత్వపు జాడలు!
భారతదేశం ఎ ప్రపంచానికి విజ్ఞాన కేంద్రంగా వెలుగొందుతున్న దేశం. స్పేస్ టెక్నాలజీ, మెడికల్ సైన్స్, డిజిటల్ విప్లవంలో అభివృద్ధి సాధిస్తున్న దేశం. కానీ అదే దేశంలో, అదే సమాజంలో... అసంఖ్యాకమైన ప్రజలు ఇప్పటికీ జాతకాలు, మంత్రాలు, వాస్తు, పంచాంగాలు, దయ్యాలు, పూజలు , బాణామతి,అనే పేర్లతో మూఢనమ్మకాల అంధకారంలో బతికేస్తున్నారు. ఇటీవల నర బలులు, బాణామతి పేరుతో చంపడాలు , హింసించటాలు వంటివి పెరగడం మనుషులను అంధకారంలోకి నెడుతున్నాయి ఇవి ప్రతీ మతంలోనూ ప్రజలను పట్టి పీడిస్తున్న రుగ్మతలుగా ఉంటున్నాయి..
ప్రతీ ఒక్కరు వారి నమ్మకాలను, సాంప్రదాయాలను ఆచరించడం ఇతర మతాల వారి ఆచార సంప్రదాయాలను గౌరవించడం చాలా ముఖ్యం.. కానీ ఈ ఆచార సంప్రదాయాలు వారి అభివృద్ధిని పెంపొందించే విధంగా వుండాలే కానీ అజ్ఞానాన్ని విస్తరించేవిగా కాదు ..

**నమ్మకం , మూఢనమ్మకం వ్యత్యాసం**

నమ్మకం అనేది తెలియని విషయాన్ని తెలుసుకునే వరకు కలిగే ఆశ. కానీ తెలిసిన తర్వాత కూడా అదే తప్పుడు భావనను కొనసాగించడమే మూఢనమ్మకం. ఉదాహరణకు %-% సూర్యుణ్ని దేవుడిగా కొలచిన కాలం సరైనదే. కానీ శాస్త్ర విజ్ఞానం సూర్యుడు నక్షత్రమని నిరూపించిన తర్వాత కూడా భయంతో లేదా సంప్రదాయమనే ముసుగులో అతనిని దేవుడిగా భావించడం మూఢనమ్మకం కాక మరేమిటి?

**మూఢనమ్మకాలకు మూలాలు:**

అజ్ఞానం, చదువు లేకపోవడం%-% తార్కికతకు కొరత:
చదువు లేకపోవడం, శాస్త్రీయ దృక్పథం లేమి మూఢ నమ్మకాలకు గడ్డం అవుతుంది.
భయం %-% సమస్యలపై అవగాహన లేకపోవడం:
అసలు సమస్యల్ని అర్థం చేసుకోకపోవడం, భయంతో చర్యలు తీసుకోవడం మూఢనమ్మకాలకు దారి తీస్తుంది.
సంప్రదాయాల పేరుతో మూఢత్వానికి ఊతం:
"పెద్దలు చెప్పినదే నిజం", "ఇలా చేస్తే మంచిదే జరుగుతుంది" అనే మాటలు మూఢత్వానికి ఆధారస్తంభాలు.
అమాయకత్వం %-% తర్కం లేని విశ్వాసం:
ఏ విషయంలోనూ శాస్త్రీయంగా విశ్లేషించక, మాంత్రికులు, పూజారుల మాటలతో జీవితం నడిపించడం చాలా మంది అమాయక ప్రజల పరిపాటిగా మారింది.
మూఢనమ్మకాలు %-% ఎవరి జీవితాన్నీ వదలవు!
వ్యక్తిగత జీవితాన్ని దెబ్బతీయడం:
వివాహాలు, పిల్లల జాతకాలు, సమస్యలపై తంత్రాలు, మంత్రాలు, నరబలులు %-% ఇవన్నీ కుటుంబాలను నాశనం చేస్తున్నాయి.

**ఆర్థికంగా దివాళా:**

పూజలు, హెూమాలు, తాయత్తులు పేరిట లక్షల రూపాయల ఖర్చు. అసలైన పరిష్కారం లేకుండా మోసపోతున్న ప్రజలు!

**సామాజిక అన్యాయం:**

బాలింతలపై మూఢనమ్మకాల పేరు మీద పీడనలు, బాలికలపై ఆచారాల పేరుతో అణచివేత, లింగ వివక్ష %-% ఇవన్నీ సమాజాన్ని వెనక్కి తీసుకెళ్తున్న తుపానులే!

**వ్యవసాయానికి భూతబాధ:**

జీవ రసాయనాల కన్నా బానామతికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయ భూములను హానిచేసే పద్ధతులు రైతుల భవిష్యత్తును మింగేస్తున్నాయి.

**ఇప్పటికీ చీకట్లో %-% చదువుకున్నవారూ!**

అవును! చదువుకున్నవారిలో కూడా బలమైన తార్కిక దృక్పథం లేకపోతే, వారు కూడా బాణామతుల చీకటి మాయలో పడిపోతారు. ఇ ఏ స్, ఐ పి స్ లు, డాక్టర్లు, సైంటిస్టులంతా కూడా కొన్ని మూఢనమ్మకాల్లో నమ్మకాన్ని పెట్టడం మనం చూశాం. ఇది జ్ఞాన సమాజానికి పెనుముప్పు.

**బలైపోతున్నవారు -మూఢనమ్మకాల మాయలో :**

క్షుద్ర పూజల పేరుతో చిన్నారులపై అత్యాచారాలు, నరబలులు
బాణామతి నెపంతో మహిళలపై చిత్రహింసలు
సంప్రదాయాల పేరుతో జంతు బలులు
భయాలు పెంచి దోపిడీకి పాల్పడే మాంత్రికులు, పూజారులు
ఇవన్నీ మన దేశ అభివృద్ధికి అడ్డుగోడలే!

**నిర్మూలనకు మార్గాలు**

విద్యతో మార్పు:
పిల్లలకు చిన్నతనం నుంచే తర్కబద్ధమైన ఆలోచనలు నేర్పాలి. పాఠశాల స్థాయిలో శాస్త్రీయ దృష్టి పాఠ్యాంశంగా ఉండాలి.
మీడియా చైతన్యం:
సినిమాలు, టీవీ షోలు, యూట్యూబ్, సోషల్ మీడియా వేదికల ద్వారా శాస్త్రీయతపై చైతన్యం తీసుకురావాలి. ప్రముఖులు గళం వినిపించాలి.
చట్టాలు - అంధశ్రద్ధ నిర్మూలన చట్టం:
మహారాష్ట్రలో అమలైనట్లు అంధవిశ్వాసాలపై నిషేధ చట్టాలు దేశవ్యాప్తంగా అవసరం. మాంత్రికులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**మేధావుల బాధ్యత:**

బుద్ధిజీవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయాలి. ప్రజల్లో భయం కాకుండా విజ్ఞానం నింపాలి. నమ్మకం బ్రతికిస్తే %-% మూఢనమ్మకం బలిచేస్తుంది!
కళ్ళు మూసుకుని నమ్మకాన్ని కొనసాగించడం కాదు%ొ %కళ్ళు తెరిచి, విచారించి, తెలుసుకుని నడిచే సమాజం కావాలి.

నేత్రసాక్షిగా గగనాన్ని చేరే విజ్ఞానయానం జరగాలంటే%ొ భూతాల నమ్మకాలను విడిచిపెట్టాలి!



మనుషుల బలహీనతలను, భయాన్ని ఆసరాగా తీసుకుని కొందరు వారి వ్యాపార స్వార్ధలకు ఈ మూఢ నమ్మకాలను వ్యాప్తి చేసి పబ్బం గడుపుకుంటున్నారు, అలాంటిని వారిని అడ్డుకోవడం అందరి బాధ్యత
గ్రహబలాలపై కాదు %-% కష్టపడి కలలు నెరవేర్చే నీ బలంపై నమ్మకం పెట్టు అనుకున్నది సాధిస్తావులి ..
ఆత్మవిశ్వాసం ముద్దు అంధ విశ్వాసం వద్దు

**జి. అజయ్ కుమార్**
**సామాజిక విశ్లేషకులు**

# ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన జిపి సెక్రటరీలు



**గుండాల, జూన్ 09( సూర్య ప్రతినిధి): :** యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలంలోని 20గ్రామ పచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు వెంటనే ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ తొ కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో దేవేందర్ రావు కు సోమవారం అందించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ ..గ్రామ పంచయతీకి సంబంధించిన ఐఎఫ్ఎంఐఎస్ ట్రెజరీ యందు పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే క్లియర్ చేయాలని, గ్రామపంచాయతీలో నిధులు విడుదల చేయాలని, పెండింగ్ చెక్కులు క్లియరెన్స్ కాకపోవడం వలన గ్రామపంచాయతీలో మాకు క్రెడిట్ ద్వారా సామాగ్రి, ట్రాక్టర్ నడిపేందుకు డీజిల్ ఇవ్వడం లేదని తెలిపారు. గ్రామపంచాయతీ రోజువారి నిర్వహణ కొరకు మా సొంత డబ్బులు అప్పు వడ్డీతో తెచ్చి ఖర్చు పెట్టే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. 11. 6 . 2025 నుండి గ్రామపంచాయతీలో ఆర్థిక లావాదేవీలు చేయలేమని తెలిపారు. గ్రామపంచాయతీలలో నెలకొంటున్న సాధారణ సమస్యలు వీధి దీపాలు తాగునీటి సమస్య వంటివి తీర్చలేక పోతున్నామని వివరించారు. ఓపిఎస్ గా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు జేపిఎస్ గా ప్రమోట్ చేయాలని తెలిపారు. ఓపిఎస్ వ్యవస్థను రద్దు చేయాలని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణ కాలాన్ని సర్వీస్ గా పరిగణించి ప్రొటెక్షన్ డిక్లేర్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సాధారణ నిధులను ట్రెజరీ నుంచి తొలగించాలని, మున్సిపాలిటీ తరహాలో ప్రత్యేక బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిధులను గ్రామపంచాయతీకి సమకూర్చాలని అన్నారు. వారంలో మూడు పర్యాయాలు సమీక్షలు సమావేశాలు అని మండల కేంద్ర కార్యాలయానికి రావడం జరుగుతుంది. వాటికి ట్రావెలింగ్ అలివేషన్స్ ఇవ్వాలని, ఉపాధి హామీ కార్యనిర్వాహన కొరకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ఉన్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులను ఉపాధి హామీ సామాజిక తనిఖీ నుండి పంచాయతీ కార్యదర్శులను తొలగించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో దేవేందర్ రావు అందించారు. ఈ వినతి పత్రం అందించే కార్యక్రమంలో మండలంలోని 20గ్రామ పంచాయతీల కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి సదస్సులు



**గుండాల, జూన్ 09( సూర్య ప్రతినిధి)::** యాదాద్రి భువనగిరి జిల్లా: రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసమే భూభారతి సదస్సు నిర్వహిస్తున్నామని తాసిల్దార్ ఎస్ హరికృష్ణ అన్నారు సోమవారం మరిపడిగా, సుద్దాల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ భూభారతిలో రెవిన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల పరిష్కారం కోసం విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అన్నారు ప్రజల వద్దకే రెవెన్యూ సేవలు కార్యక్రమానికి మంచి స్పందన ఉందని రైతులు తమ సమస్యలను తెలియజేస్తున్నారని మేము ఇచ్చే దరఖాస్తు ఫారం నింపి మీ దగ్గర ఉన్న దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిపినట్లైతే పూర్తి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు ముఖ్యంగా చనిపోయిన వారి స్థిర చరస్తులు కలిగి ఉన్న రైతులు సర్వేనెంబర్ ప్రకారంగా ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న చేసుకోవాలన్నారు పెండింగ్ లో ఇతర సమస్యలు ఏవి ఉన్నా కూడా ఈ సదస్సులో దరఖాస్తు చేసుకున్నట్లయితే విచారణ జరిపి పరిష్కరిస్తామని అన్నారు ఇందులో భాగంగా మరిపడిగా గ్రామంలో నుండి 120 దరఖాస్తులు రాగ సుద్దాల గ్రామంలో నుండి 80 దరఖాస్తులు వచ్చినట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నీలిమ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆర్ఐ అనసూర్య కృష్ణ నాగార్జున ఎల్లయ్య యాదగిరి మాధవి ఉమా వెంకన్న యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ వెంకటస్వామికి... మంత్రివర్గంలో చోటు కల్పించడం హర్షం

**మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషన్.**



**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 09( సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గడ్డం వివేక్ వెంకటస్వామి నేడు మంత్రివర్గంలో వికసించడం ఉద్యమకారులకు, దళిత సంఘాలకు ఆనందాన్ని కలిగిస్తుందాని, తండ్రి గడ్డం వెంకటస్వామి (కాకా) బాటలో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఆది నుంచి ప్రజాసేవలోనే పాతుకుపోయిన కుటుంబంలో పెరిగిన వివేక్ ఏ పదవిలో ఉన్న సమాజం పట్ల బలమైన బాధ్యతను పెంచుకున్నారు. చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక న్యాయం పాటించి మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వడాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న నారాయణపూర్ మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో మాల జాతి సామాజిక వర్గానికి పెద్దదిక్కై ముందుండి సామాజిక వర్గాన్ని చైతన్యపరిచి, మాలలకు అండగా నిలిచిన మాల జాతి ముద్దుబిడ్డ వివేక్ వెంకటస్వామి రానున్న రోజుల్లో మన మాల సామాజికవర్గన్ని విద్య, వైద్యం, రాజకీయాల్లో అండగా నిలవాలని మీ పక్షాన మీకు మద్దతుగా మన జాతి మీ వెంటే నడుస్తుందని మాట్లాడారు. ప్రభుత్వంలో ఉండి కూడా మాల జాతికి అన్యాయం జరిగిన రోజున ప్రశ్నించే గొంతుకై, యుద్ధానికి సిద్ధమై లక్షలాది మంది మాలలను ఏకతాటిపైకి తెచ్చిన గొప్ప నేత వివేక్ వెంకటస్వామి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు తరపున హర్షం వ్యక్తం చేశారు.త్వరలోనే మంత్రి గడ్డం వివేక్ ని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా దళిత సంఘాల,మాలల మహానాడు ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి వివేక్ వెంకటస్వామిని ఆహ్వానిస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మాలలకు జరిగిన అన్యాయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు వెళ్లి అర్హులకు ఇండ్లు లేని మాలలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ఉద్యమిస్తామని,న్యాయం జరిగే వరకు మీ నాయకత్వం పోరాడుతామని మాలమాహానాడు మండల ప్రధాన కార్యదర్శి కట్ట గాలీభ్ రోషబ్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి, జూన్ 09( సూర్య ప్రతినిధి ):** మాజీ మంత్రి స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా స్థానిక చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు రోగులకు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పారా శ్యామ్ ,తాళ్ళ రమేష్ గౌడ్ ఎర్రగౌతమ్ ,చింటూ,సందీప్, లక్ష్మణ్ , శ్రీనాథ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్,వాకిటి శ్రీహరిలకు శుభాకాంక్షలు

**కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు రహీమ్ షరీఫ్**





**సంస్థాన్ నారాయణపూర్, జూన్ 09( సూర్య ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ నియోజక వర్గం ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి,ధర్మపురి నియోజకవర్గం ఎంఎల్ఏ లక్ష్మణ్ కుమార్ లను కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గాలకు చెందిన ఎంఎల్ఏ లను మంత్రి వర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవులు కేటాయించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అడబిడ్డలకు అండగా నిలిచిన చలమల్ల కృష్ణ రెడ్డి.

మృతుని కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం



**సంస్థాన్ నారాయణపుర్, జూన్ 09(సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్ర పరమేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి విషయం తెలుసుకొని వెంటనే మృతుని భౌతికాయానికి పూలమాలవేసి నివాళిలు అర్పించారు. అనంతరం ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు ఉండడంతో తన వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. పిల్లల చదువులకు కూడా సహకరిస్తానని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేలకొండపల్లి బిసి బాలికల వసతి గృహములో అడ్మిషన్లు పెంపు కి హాస్టల్ బాట

-వసతి గృహ సంక్షేమ అధికారిణి సౌజన్య



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ) :** నేలకొండపల్లి మండల కేంద్రంలో వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహములో ఈ విద్యా సంవత్సరమునకు 3వ తరగతి నుండి 10వ తరగతి బాలికలకు హాస్టల్ వస్తే కల్పిస్తున్నామని విద్యార్థులు జాయిన్ కావాలని నేలకొండపల్లి ఎస్సీబీసీ కాలనీ పలు ప్రాంతాల్లో వసతి గృహ సంక్షేమ అధికారి సౌజన్య పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు హాస్టల్ నందు ప్రతి విద్యార్థికి ఉచితముగా నోటు పుస్తకాలు ఇవ్వబడును. ప్రతి విద్యార్థికి నాలుగు జతల దుస్తులు రెండు దుప్పట్లు ట్రంకు పెట్టె స్టీలు గ్లాసు స్టీల్ ప్లేటు సన్న బియ్యంతో భోజనం విద్యార్థులకు ప్రతి గదిలో ఫ్యాన్లు ట్యూబ్స్ ఇన్వర్టర్ ఇతర అనేక సౌకర్యాలు ఉన్నాయని హాస్టల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు.

## నార్కట్ పల్లి అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోని అధికారులు

-టీజే ఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి



**నల్లగొండ( సూర్య న్యూస్ )** నార్కట్ పల్లి మండల కేంద్రంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారింది ప్రజలు ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ పట్టించుకోని మండల అధికారులు. నిన్న గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పన్నాల గోపాల్ రెడ్డి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నార్కట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధి నాలుగో వార్డ్ లోని కొన్ని నివాస సముదాయాల మధ్య మురుగునీరు చేరి మురికి కోపంలో మారింది దీనితో దుర్గం, దుర్వాసనలతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు కుప్పలు కుప్పలుగా పెరుగుతున్నాయి అనారోగ్య బారిన పడు తామనే భయం ఒకవైపు ఇండ్లకు నష్టము జరుగుతుందో ఏమోనని స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గతంలో వర్షం కురిసి నప్పుడు ఇండ్లలో కూడా నీరు చేరడం జరిగింది. ఇండ్లు కూలి ప్రమాదానికి గురి అయితే అధికారులే బాధ్యత వయించి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఉన్నది, అందుకే కలెక్టర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా మండల కేంద్రంలోని నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారు వెంటనే కలెక్టర్ స్పందించి నిర్మాణం పూర్తి చేయాలనీ విజ్ఞప్తి చేసినారు.

## మర్రిగూడ ఏరువాకకు రైతన్నలు సన్నద్ధం



**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి మండలంలో రైతులు తమ భూములను దున్ని ఏరువాకకు సిద్ధం అయ్యారు రైతులు పత్తి ఆముదం జొన్న కంది పంటలకు సన్నద్ధమవుతున్న నారు విత్తనాలు నాటడానికి కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్నామని కొందరు రైతులు తెలిపారు

## మర్రిగూడ మండలంలో చండూర్ ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

**సూర్య ప్రతినిధి మర్రిగూడ** మర్రిగూడ మండలం లో భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి వట్టిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన భూభారతి సదస్సును చండూర్ ఆర్డీవో రమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు భూ బాధితుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దారు శ్రీనివాస్ డిటి చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ శీను నాయక్ ఆర్ ఐ పాండురంగారెడ్డి జహీరుద్దీన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు




## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

**సూర్య ప్రతినిధి మర్రిగూడ** రేపు అనగా 10.06.2025 నాడు 33 కెవి శివన్నగూడ ఫీడర్ లైన్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 8 గంటల నుంచి 11: 30 వరకు శివన్నగూడ దామర భీమనపల్లి కేబి పల్లి పరిధిలో సబ్ స్టేషన్ గల గ్రామాలకు పవర్ సప్లై అంతరాయం ఉండును కావున ఆయా గ్రామాల కన్స్యూమర్ స్ సహకరించగలరు

# రవాణా మంత్రి పొన్నంకు ఉద్యమకారుల వినతి

**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

**తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకులు బత్తుల సోమయ్య**

**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** ఖమ్మం లో గౌడ సంఘం భవనం శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు భద్రత కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులు వినతి పత్రం అందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందించి సీఎంతో మాట్లాడి ఖచ్చితంగా ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని త్వరలో మీ కోరికలు తీర్చుతామని హామీ ఇచ్చారు. వారికి ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ అంబాల రామారావు అంగిడి బిక్షం తునికి పార్టీ చారి ఉల్లంగి పద్మ బోయినపల్లి రామాంజనేయులు ఒడిత్య రాజేష్ నాయక్ బొల్లి కొండ పాపయ్య జంపని అంజయ్య కాలింగ్ గురవయ్య వడ్డేబోయిన వెంకటేశ్వర్లు షేక్ మస్తాన్ సాహెబ్ లక్ష్మీకాంతం



రామ్మూర్తి మంగీలాల్ ప్రేమా భాయ్ ధనమ్మ జయమ్మ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ

**వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి**

**చౌటుప్పల్,జూన్ 09( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ పదవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం దేవాలయంలో కరపత్రిక ఆవిష్కరణ చేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... జూన్ 10, 11, మంగళ, బుధవారం రోజులలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి పదవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమాలు ఈనెల 10న ఉదయం సుప్రభాతం, గోపూజ, గణపతి పూజ, స్వస్థ పుణ్యాహవాచనం, ధ్వజారోహణం తదుపరి దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు, తదుపరి తీర్థ ప్రసాద వితరణ, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 11న బుధవారము ఉదయం సుప్రభాత సేవ, 07 గంటల 30 నిమిషాలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు హెూమము 11 గంటలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకములు, మహా పడిపూజ భజన కార్యక్రమం తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ రెండు రోజుల బ్రహ్మోత్సవాలకు అయ్యప్ప భక్తులు, దాతలు చౌటుప్పల



పట్టణ, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా, మోగుదాల రమేష్ గౌడ్, సుర్వి నరసింహా గౌడ్, తిరందాసు జగన్, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము గౌడ్, సుక్క సుదర్శన్, కర్నాటి శ్యాం కుమార్, బొడ్డు రాజేందర్ రెడ్డి, ఆలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి, ఆంజనేయ చారి, కాసోజు మధు పాల్గొన్నారు.

## పంటి కింద నలుసుగా వర్మ..

**కాకినాడ :** పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేనల మధ్య విభేదాలు రోజురోజుకు ముదురుతున్నాయి. అక్కడ టీడీపీ నేతలకు, జనసేన నేతలకు మధ్య పొసగడం లేదు. పవన్ కల్యాణ్ మాజీ ఎమ్మెల్యే వర్మ కు ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ అక్కడ ఉన్న జనసేన ఇన్ ఛార్జులతో పాటు కార్యకర్తలు టీడీపీ నేతలు లెక్క చేయడం లేదు. కనీసం ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా ఆహ్వానాలు ఉండటం లేదు. దీంతో జనసేన నేతల పర్యటనల్లో టీడీపీ నేతలు జై వర్మ.. జై జై టీడీపీ అన్న నినాదాలు పెద్దయెత్తున వినిపిస్తున్నాయి. నాగబాబు పర్యటించినప్పుడు కూడా ఇవే నినాదాలు వినిపించాయి. అయితే జనసేన లోకల్ లీడర్స్ మాత్రం పట్టించుకోవడం లేదు. మరొకవైపు మాజీ ఎమ్మెల్యే వర్మ కూడా ఇక లాభం లేదనుకున్నాడో ఏమో రివర్స్ అటాక్ కు రెడీ అయినట్లు కనపడుతుంది. ఇటు కూటమి ధర్మానికి తూట్లు పడకుండానే, జనసేన నేతలను ఇరుకునపడేలా ఆయన చేస్తున్న కామెంట్స్ వైరల్ గా మారుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో ఇసుక దోపిడీ కొనసాగుతుందని తెలిపారు. ఇసుక మాఫియా పిఠాపురం నియోజకవర్గంలో రాజ్యమేలుతుందని, రాత్రి వేళ రెండు వందల లారీల ఇసుకను తరలిస్తున్నారని కూడా వర్మ వ్యాఖ్యానించడం విశేషం. పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని, పోలీసులకు కూడా భారీగానే ముడుపులు ముడుతున్నట్లు అనిపిస్తుందని వర్మ అనడం మరింత ఇబ్బంది పెట్టేలా ఉంది ఉప ముఖ్యమంత్రిగా అందరికీ ఆదర్శంగా ఉందామనుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని మిత్ర పక్షానికి చెందిన నాయకుడు విమర్శలు చేస్తుంటే పవన్ పరువు పోవడమే కాకుండా, పిఠాపురంలో ఏదో జరుగుతుందని అందరకీ అర్థమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమంలో కూడా వర్మకు టీడీపీ నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వడం కనిపించింది. దీంతో మహానాడు తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే పవన్ కల్యాణ్ పేరు ప్రస్తావించకపోయినా, ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేయాలన్న భావన వర్మలో ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వర్మ మామూలుగా చేసిన వ్యాఖ్యలుగా దీనిని చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే వర్మ సీనియర్ నేత. ఆయన ఏం మాట్లాడితే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో అందరికీ తెలుస్తుంది. కానీ గతంలో నాగబాబు జనసేన ఆవిర్భావ దినోత్సవంలో చేసిన వ్యాఖ్యలు వర్మను ఇబ్బంది పెట్టేవిగా ఉన్నాయి. అలాగే నాదెండ్ల మనోహర్ కూడా పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా అని అనడం వర్మ ఇగోను దెబ్బతీసిందంటున్నారు. ఈ వ్యాఖ్యలకు కౌంటర్ గానే ఇసుక అక్రమ రవాణా పిఠాపురం నియోజకవర్గంలో జరుగుతుందంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు జనసేనను ఇరకాటంలోకి నెట్టేసి నట్లే కనిపించాయి

## మర్రిగూడ సురమాంబ శ్రీ కంట మహేశ్వర స్వామి బోనాలు



**సూర్య మర్రిగూడ** మర్రిగూడ మండలంలో ఎర్రగండ్లపల్లి గ్రామంలో సురమాంబ శ్రీ కంఠ మహేశ్వర స్వామి బోనాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తీశారు పోతురాజు శివసత్తులు ఆటలు చూపర్లను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి. వల్లపు సంతోష్ కుక్క కడుపు ముత్యాలు జమ్మల వెంకటేష్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బిజినెస్

### రైతులకు మోడీ సర్కార్ బంపర్ ఆఫర్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు. రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు. ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది. 2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

### స్టార్టప్స్‌కు నిబంధనల సంకెళ్లు మోహన్‌దాస్ పాయ్

ప్రభుత్వ స్టార్టప్స్ విధానంపై ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్/ సీఎఫఓ, ఆరిన్ క్యాపిటల్ చైర్మన్ మోహన్‌దాస పాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నియంత్రణలు ఈ రంగానికి పెద్ద గుది బండలా మారాయన్నారు. దీంతో దేశీయ స్టార్టప్స్ తమకు అవసరమైన పెట్టుబడుల్లో 80 శాతం విదేశాల నుంచి సమకూర్చుకోవాల్సి వస్తోందని చెప్పారు. “2014-2024 మధ్య కాలంలో స్టార్టప్స్‌పై చైనా 83,500 కోట్ల డాలర్లు, అమెరికా 2.32 లక్షల కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టాయి. మనం కేవలం 16,000 కోట్ల డాలర్లతో సరిపుచ్చాం. మళ్లీ అందులో 80 శాతం నిధులు విదేశాల నుంచి వచ్చాయి. అంటే మన స్థానిక పెట్టుబడులు పెద్దగా లేవని అర్థం” అన్నారు. ఈ కారణం చేతే స్టార్టప్స్ సంఖ్యలో మన దేశం 1.65 లక్షల స్టార్టప్స్‌తో ప్రపంచంలో మూడో స్థానంలో ఉన్నా, నవ కల్పనలు పెద్దగా లేవని మోహన్ దాస్ పాయ్ స్పష్టం చేశారు.

## మరో సంచలనం సృష్టించేందుకు
# సిద్ధమవుతున్న అంబానీ

ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ ప్రపంచం కొనసాగుతోంది. రోజురోజుకు మార్కెట్లో సరికొత్త మొబైళ్లు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఫీచర్స్‌ను ఉపయోగించి బడ్జెట్ ధరల్లో విడుదల చేస్తున్నాయి మొబైల్ తయారీ కంపెనీలు. ఇప్పుడు రిలయన్స్ జియో మార్కెట్లో సంచలన సృష్టించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి లక్ష్యం భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ పరిశ్రమపైనే. 4+, 5+, ఫీచర్ ఫోన్ పరిశ్రమలో ముఖ్యాంశాలుగా నిలిచిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని కంపెనీ ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ విభాగంపై దృష్టి సారించింది. కంపెనీ గతంలో అనేక స్మార్ట్‌ఫోన్‌లను కూడా విడుదల చేసినప్పటికీ, జియో ఫోన్ 5+ వార్తల్లో నిలుస్తోంది ఎందుకంటే ఇది సాధారణంగా రూ.30,000 లేదా అంతకంటే ఎక్కువ ధర ఉన్న ఫోన్‌లలో మాత్రమే కనిపించే ఫీచర్స్ కలిగి ఉంది. ఇది రూ. 2500 ధరల్లో అందుబాటులో ఉండవచ్చని తెలుస్తోంది. వస్తున్న లీకుల ప్రకారం.. జియో ఫోన్ 5+లో 200-మెగాపిక్సెల్ వెనుక కెమెరా ఉండవచ్చని తెలుస్తోంది. ఇది చాలా హై-ఎండ్ ఫోన్‌లు మాత్రమే కలిగి ఉంటుంది. దీని అర్థం జియో ఫోన్ 5+ మంచి నాణ్యతతో కూడిన ఫోటోలు తీయగలదని




తెలుస్తోంది. దీనికి 32వీు ఫ్రంట్ కెమెరా ఉంటుంది. ఇది ఈ రోజుల్లో చాలా మిడ్-రేంజ్ ఫోన్‌ల కంటే ఎక్కువ. ఈ ఫోన్‌కు ఃబూ= -లాంటి” కెమెరా ఉండవచ్చు.బ్యాటరీ కెపాసిటీ: జియో ఫోన్ 5+ 7200వీూష్ట్ర బ్యాటరీతో వస్తుందని చెబుతున్నారు. ఇప్పుడు రూ. 10,000 లోపు ఫోన్‌లో మీరు అరుదుగా చూసే బ్యాటరీ పరిమాణం ఇది. ఇది పవర్ బ్యాంక్‌లో మీరు ఆశించే బ్యాటరీ పవర్. ఇది 120ఔ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతు ఇస్తుందని వ్యాపిస్తున్న పుకార్ల ద్వారా తెలుస్తోంది. విద్యుత్ సరిగ్గా ఉండని ప్రాంతాల్లో నివాసించే వారికి, సమయానికి ఛార్జర్‌ను కూడా తీసుకెళ్లలేని వారికి ఎంతో ఉపయోగంగా ఉండవచ్చు. ఈ జియో ఫోన్ 5+ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్‌తో నడుస్తుందని, ఇది రోజువారీ పనులు, యూట్యూబ్, లైట్ గేమింగ్, మల్టీ టాస్కింగ్‌కు సరిపోతుందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. మోడల్‌ను బట్టి =ూవీ 16+దీ వరకు, స్టోరేజ్ 512+దీ వరకు ఉండవచ్చని తెలుస్తోంది. డిస్‌ప్లే సైజ్.. ఇక ఈ స్మార్ట్‌ఫోన్ 5.5-అంగుళాల డిస్‌ప్లేను 120ఎఓ రిఫ్రెష్ రేట్‌తో కలిగి ఉండే అవకాశం ఉంది. ఇది ఈ ధర శ్రేణికి అసాధారణం. ఇందులో పూర్తి 5+ సపోర్ట్, డ్యూయల్-బ్యాండ్ ఔఱ-ఖీఱ, బ్లూటూత్ 5.2 మరియు రివర్స్ ఛార్జింగ్ కూడా ఉంటాయట. దీని ద్వారా మీరు ఇతర ఫోన్‌లను ఛార్జ్ చేయవచ్చు. జియో నుంచి వచ్చే ఈ ఫోన్‌లో ఈ ఫీచర్స్ అన్ని ఉన్నట్లయితే స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వరూపాన్నే మారుస్తుంది. ఇక బేస్ మోడల్ ధర రూ.4,999, రూ.5,999 మధ్య ఉండవచ్చని వినియోగదారులు భావిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు

తాజాగా జూన్9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారంపై కేవలం పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఇటీవల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయాలు దాటేసింది. మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేయడం భారతీయ సాంప్రదాయంలో ఉంది. ఇక పెళ్లి సీజన్ వచ్చిందంటే చాలు బంగారం షాపులన్ని వినియోగదారులతో కిటకిటలాడుతుంటాయి. అయితే భారతదేశంలో బంగారం అంటే మహిళలకు ఎంతో ఇష్టం. ధరలు పెరిగినా, తగ్గినా వినియోగదారులకు షాపులన్ని కిటకిటలాడుతుంటాయి. ఇక తాజాగా జూన్9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు అతి స్వల్పంగా తగ్గాయి. అంటే తులం బంగారంపై కేవలం పది రూపాయలు మాత్రమే తగ్గింది. ఇటీవల బంగారం ధర ఏకంగా లక్ష రూపాయాలు దాటేసింది. ఆ తర్వాత క్రమ క్రమంగా దిగి వచ్చింది. ఇప్పుడు మళ్లీ లక్ష రూపాయలు దాటేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం



ధర 98,110 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,940 రూపాయల వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 97,960 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 89,790 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలోపై అతి స్వల్పంగా అంటే వంద రూపాయల మేర తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 6900 రూపాయల వద్ద కొనసాగుతోంది.

## స్పోర్ట్స్

## తెలుగు నేలపై ఐపీఎల్ తరహా టీ20 లీగ్..
# ఆగస్టులో ఆరంభం!

పొట్టి క్రికెట్ స్వరూపాన్ని మార్చేసిన ఐపీఎల్ పలు దేశాల్లో టీ20 లీగ్స్‌కు బీజం వేసింది. ఐపీఎల్ సూపర్ హిట్ కావడంతో మనదేశంలో మహిళా క్రికెట్ పురోగతిని దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ మహిళల ప్రీమియర్ లీగ్‌కు రూపమిచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్ర క్రికెట్ సంఘం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా క్రికెట్ అభ్యున్నతి కోసం గతంలో నిర్వహించిన ఐపీఎల్ తరహా లీగ్‌ను పునరుద్ధరించాలని సంకల్పించింది. ఆదివారం విజయవాడలో జరిగిన వార్షిక సమావేశంలో ఏసీఏ ప్రతినిధులు ఈ తీర్మానానికి వచ్చారు. ఇప్పటికే ఆరు పురుషుల జట్లతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తోంది ఏసీఏ. ఈ లీగ్ విజయవంతం కావడంతో మహిళా క్రికెటర్ల నైపుణ్యాలు మెరుగపరచడంతో పాటు వాళ్లకు జాతీయ జట్టుకు ఎంపికయ్యేలా చేయాలని ఏసీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతకుముందు మహిళా క్రికెటర్లతో ఆంధ్రా ఉమెన్స్ టీ20 లీగ్‌ను నిర్వహించిన అనుభవమూ అసోసియేషన్‌కు ఉంది. మూడు జట్లు తలపడే ఈ టోర్నీ నిరుడు అర్థాంతరంగా వాయిదా పడింది. అయితే.. ఈ ఏడాది మరొక జట్టును చేర్చి.. మొత్తంగా 4 టీమ్స్‌తో లీగ్‌ను జరపాలనే ఉద్దేశంతో ఉన్నారు క్రికెట్ సంఘం పెద్దలు. ‘మహిళా క్రికెటర్ల కోసం కార్యదర్శి ఎస్ సతీశ్ మహిళా క్రికెట్ పురోగతికి కట్టుబడి ఉన్నారు’ అని సోమవారం ఆంధ్రా క్రికెట్ సంఘం అధికారి ఒకరు వెల్లడించారు. ఆగస్టులో మహిళల టీ20 లీగ్ నిర్వహణకు సన్నాహకాలు చేస్తున్నామని ఏసీఏ వర్గాలు తెలిపాయి.



ఐపీఎల్ తరహాలో టీ20 లీగ్ జరపాలనే నిర్ణయం రాష్ట్రంలో మహిళల క్రికెట్ అభ్యున్నతి ఏసీఏ కృషికి నిదర్శనం కానుంది. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(విజయవాడ ఎంపీ),

**మిథాలీ రాజ్ కన్వీనర్‌గా**

కానీ, ఏకకాలంలో అటు పురుషుల, ఇటు మహిళల లీగ్ నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఎందుకంటే.. స్టేడియం, ఆటగాళ్ల కిట్, ఇతర సామగ్రి.. వంటివాటిని తరలించడం ఖర్చు, సమయంతో కూడిన పని. అయినా సరే ఆగస్టులో రెండు లీగ్స్‌ను జరిపేందుకు ఏసీఏ సిద్ధమవుతోంది. ప్రస్తుతానికి నిర్వహణ వ్యయం అంతా అసోసియేషన్ చూసుకోనుంది. త్వరలోనే దీన్ని ఫ్రాంచైజీ లీగ్‌గా మార్చాలనే ఆలోచనతో ఉంది ఏసీఏ. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రస్తుతం ఏపీ మహిళా క్రికెట్‌కు కన్వీనర్‌గా వ్యవహరిస్తోంది. ఆమె సలహాలు సూచనలను ఆచరణలో పెడుతూ మహిళా క్రికెట్ కార్యక్రమాలను చూసుకునేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనుంది ఏసీఏ. అంతేకాదు పూర్తిగా మహిళా సభ్యులతో కూడిన సెలెక్షన్ కమిటీకి కూడా రూపమివ్వనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

### ఇంగ్లండ్‌తో తొలి టెస్టు.. చరిత్రకు అడుగు దూరంలో బుమ్రా



ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు భారత క్రికెట్ జట్టు అన్నివిధాల సన్నదమవుతోంది. ఇప్పటికే ఇంగ్లండ్ గడ్డపై అడుగు పెట్టిన టీమిండియా.. లార్డ్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్ శర్మ టెస్టులకు వీడ్కోలు పలకడంతో భారత జట్టు కొత్త టెస్టు కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. అదేవిధంగా సాయిసుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్‌లకు తొలిసారి భారత టెస్టు జట్టులో చోటు దక్కగా.. వెటరన్ కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇచ్చాడు. ఇక ఈ సిరీస్‌తో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ ఆరంభం కానుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. మొదటి టెస్టుకు ముందు టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాను పలు అరుదైన రికార్డు ఊరిస్తోంది. ఈ మ్యాచ్‌లో బుమ్రా రెండు వికెట్లు పడగొడితే సెనా(దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డులెక్కుతాడు. ప్రస్తుతం ఈ రికార్డు పాకిస్తాన్ పేస్ బౌలింగ్ దిగ్గజం వసీం అక్రమ్ పేరిట ఉంది. సెనా దేశాల్లో అక్రమ్ 32 టెస్టులు ఆడి 146 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా ఇప్పటివరకు 31 టెస్టులు ఆడి 145 వికెట్లు సాధించాడు. కాగా ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా కేవలం మూడు మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. వర్క్‌లోడ్ మెనెజ్‌మెంట్ కారణంగా మిగిలిన రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇవ్వనున్నట్లు టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ వెల్లడించాడు. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, యశస్వి జైస్వాల్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ద్ కృష్ణ, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

### స్వదేశంలో వెస్టిండీస్, ఆస్ట్రేలియా సిరీస్.. మ్యాచ్ వేదికల్లో మార్పులు.!



ఐపీఎల్ ముగియడంతో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు అనంతరం స్వదేశంలో వన్డే సిరీస్ ఆడనుంది. మహిళల జట్టు సైతం సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి సోమవారం మ్యాచ్ వేదికలను ఖరారు చేసింది. అయితే.. షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా కేటాయించిన మైదానాల్లో స్వల్ప మార్పులు చేసింది బీసీసీఐ. వెస్టిండీస్ పురుషుల జట్టు అక్టోబర్‌లో రెండు టెస్టుల సిరీస్ కోసం భారత పర్యటనకు రానుంది. ఇరుజట్ల మధ్య తొలి మ్యాచ్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో జరుగనుంది. అనంతరం 10వ తేదీన రెండో టెస్టు కోల్‌కతాలో జరగాల్సింది. కానీ, ఈ మ్యాచ్‌ను వేదికను ఢిల్లీకి తరలించింది బీసీసీఐ. నవంబర్ 14న భారత్, దక్షిణాఫ్రికాలు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో తొలి టెస్టు ఆడాల్సింది. కానీ, ఇప్పుడు ఆ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది.

**చిదంబరంలో కాదు**

హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా స్వదేశంలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇంతకుముందు ఈ మూడు వన్డేల సిరీస్‌ను చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించాలనుకున్నారు. కానీ, కానీ, అక్కడ పిచ్, మరమ్మతు పనులు జరుగుతున్నందున వేదికను మార్చాలని బీసీసీఐ భావించింది. అందుకే వీటిలో తొలి రెండు మ్యాచ్‌లను ఛండీగఢ్‌లో, చివరి వన్డేను ఢిల్లీలో జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. అలానే భారత ‘ఏ’ జట్టుతో దక్షిణాఫ్రికా ‘ఏ’ జట్టు మ్యాచ్‌ల వేదిక కూడా మారింది. నవంబర్ 13 నుంచి మూడు వన్డే మ్యాచులకు చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యం ఇవ్వాల్సింది. అయితే.. ఈ మైదానం బదులు రాజ్‌కోట్‌లో సఫారీ ఏ జట్టుతో భారత కుర్రజట్టు తలపడనుంది.

# ఏంటి తమ్ముడు ఈ గోల హీరోయిన్లతో ట్రైలర్ డేట్ అనౌన్స్‌మెంట్!



ఇటీవల టాలీవుడ్ మూవీ ప్రమోషన్లలో డిఫరెంట్‌గా ట్రై చేస్తున్నారు. అందరికంటే కాస్తా భిన్నంగా చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. తాజాగా నితిన్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'తమ్ముడు' మేకర్స్ అదే అలానే ట్రై చేశారు. గతంలో మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసేందుకు కొత్తగా ట్రై చేశారు. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ ఇ?చ్చేందుకు మరోసారి అదే స్టైల్‌నే ఫాలో అయ్యారు. హీరోయిన్లు హడావుడి చేస్తూ ట్రైలర్ డేట్ ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో 'నేను అడగడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విషయంలోనూ అంతే' అంటూ వర్ష బొల్లమ్మ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. అయితే మేము చెప్తాం అంటూ అక్కడే ఉన్న హీరోయిన్ సప్తమీ గౌడ, స్వాసిక చెబుతారు. ఈ మాట విన్న లయ అసలు మీరిద్దరు ఎవరు? అని ప్రశ్నిస్తుంది. వేరే సినిమాలో నటించి.. తమ్ముడు అనుకున్నారా? అంటూ వర్ష బొల్లమ్మ నవ్వులు పూయిస్తుంది. చివర్లో డైరెక్టర్ ఎంట్రీ ఇచ్చి.. ఏంటి మీ గోల? మీ డౌట్స్ క్లారిఫై అవ్వాలంటే ట్రైలర్ చూడండి అని అనడంతో వీడియో ముగుస్తుంది. టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తమ్ముడు ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కాగా.. ఈ సినిమాలో సప్తమి గౌడ, లయ, వర్ష బొల్లమ్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ మూవీ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.



# ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్. 2021 డిసెంబరులో రిలీజైన ఈ సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ తీస్తున్నారు. షూటింగ్ చాలావరకు పూర్తి చేశారు. జూన్ 10న అంటే రేపటి రోజున బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. తొలి భాగానికి ఏ మాత్రం తగ్గకుండా ఈసారి కూడా సినిమాని ప్లాన్ చేస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఆ విషయం అర్థమవుతోంది. తొలి భాగంతో పోలిస్తే ఈసారి బాలకృష్ణ లుక్‌లో చిన్నపాటి మార్పులు చేశారు. పొడవాటి జుత్తుతో పాటు పొడుగు గడ్డంతో బాలకృష్ణ సరికొత్తగా కనిపించారు. మంచు కొండల్లో ఆయన్ని పరిచయం చేస్తూ.. ఓ ఫైట్ సీన్ చూపించారు. 'నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ విలన్‌కి వార్నింగ్ ఇచ్చే ఓ డైలాగ్ కూడా ఉంది. మంచు కొండల్లో బాలయ్య నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ కాస్త కృత్రిమంగా అనిపించాయి. అలానే విలన్ ఎవరనేది రివీల్ చేయలేదు. ఎప్పటిలానే తమన్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఆకట్టుకున్నాడు. సెప్టెంబరు 25న సినిమాని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మరి అది తేదీకి పవన్ 'ఓజీ' కూడా రిలీజ్ కానుంది. ఇద్దరూ వస్తారా? లేదంటే ఎవరైనా తప్పుకొంటారా అనేది చూడాలి? ఈ సినిమాకు బోయపాటి దర్శకుడు కాగా.. 14 రీల్స్ సంస్థతో పాటు బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ఓ నిర్మాతగా వ్యవహరిస్తోంది. 'అఖండ' నుంచి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన బాలయ్య.. తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలతో వరస హిట్స్ అందుకున్నారు. తాజాగా రిలీజైన 'అఖండ 2' టీజర్ చూస్తుంటే మరోసారి ప్రేక్షకుల్ని అలరించడం ఖాయమనిపిస్తోంది.



## పరువాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్



# కవలలను టార్గెట్ చేసి చంపే సైకో కిల్లర్.. ఓటీటీలో ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్..

ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో పలు కొత్త సినిమాలు రిలీజవుతున్నాయి. అలాగే ఓటీటీలోనూ పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. ఈ వారం ఓటీటీల విషయానికి వస్తే.. సమంత శుభం, మలయాళం సినిమా జింఖానా, అలాగే రానా నాయుడు లాంటి ఆసక్తికర సినిమాలు,వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వస్తున్నాయి. అయితే వీటితో పాటు ఓ ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ కూడా స్ట్రీమింగ్ కు వస్తోంది. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ సినిమా జనాలకు బాగా నచ్చేసింది. ఒక పట్టణంలో సీరియల్ కిల్లింగ్స్ జరుగుతూ ఉంటే వాటిని అడ్డుకునేందుకు పోలీసులు ఎలాంటి ప్లాన్ వేశారు అనేది ఈ మూవీలో చక్కగా చూపారు. ఇక ఐఎమ్‌డీబీ కూడా ఈ సినిమాకు 7.9 రేటింగ్ ఇవ్వడం విశేషం. సినిమా కథ విషయానికి వస్తే.. వైజాగ్‌లో వరుస హత్యలు జరుగుతుంటాయి. తొలుత ఈ కేసును ఏసీపీ డీల్ చేస్తాడు. అయితే విచారణ మధ్యలోనే అతనికి యాక్సిడెంట్ అవుతుంది. దీంతో సిన్సియర్ పోలీసాఫీసర్ అయిన హీరో చేతికి ఈ కేసు వస్తుంది. ఈ హత్యల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. చనిపోయినవారంతా కవలలు అని, ఇద్దరిలో ఒకరిని మాత్రమే చంపుతున్నారని హీరో తెలుసుకుంటాడర. మరి ఈ హత్యలు చేస్తున్న సీరియల్ కిల్లర్ ఎవరు? ట్విన్స్‌లో ఒకరిని మాత్రమే ఎందుకు చంపుతున్నాడు? వారితో సీరియల్ కిల్లర్‌కు ఉన్న సంబంధం ఏంటి? పోలీసులు ఈ కేసును సాల్వ్ చేశారా? చివరకు హంతకుడిని పట్టుకున్నారా? లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ ఇంటెన్స్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ పేరు లెవెన్. నవీన్ చంద్ర హీరోగా నటించాడు. రియా హరి, శశాంక్, అభిరామి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించారు. ఏఆర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. మే 16న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో13 నుంచి లెవెన్ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడేవారికి లెవన్ ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.